
# సర్దుకుపో!

## ఆళ్ల అప్పారావు




"కెన్నై అసిస్ట్ యూ?"

"థేంక్యూ. వేరీజ్ యువర్ బాస్?"

"వన్ మినిట్. ప్లీజ్ సిడౌన్ సర్! సిడౌన్ మేడమ్!"

"గుడ్మార్నింగ్ సర్."

"వెరీ గుడ్మార్నింగ్."

"అరె! పైనున్నారా?! యువర్ షోరూమీజ్ వెరీ నైస్! ఈ చిన్న అటకలాంటి స్లేబ్ మీద ఆఫీసు, కింద షోరూమ్........ చాలా మంచి ప్లానండీ."

"మరేఁ....గుమస్తాలకి, టైపిస్టుకి సేల్స్ డివిజన్‌తో సంబంధం వుండకూడ దనుకున్నాను. సెపరేట్ ఆఫీసుకి స్థలం లేదు. ఇంత పెద్ద షో రూమ్‌లో సేల్స్‌మెన్ని అన్నివేళలా నమ్మలేను.... వచ్చిన కష్టమర్సందరినీ ఆ పైనుంచి గమనించగలుగుతున్నాను. ముఖ్యంగా మీలాంటి ముఖ్యుల్ని వెంటనే ఆహ్వానించి కోరిన సేవలు అందించగలుగుతున్నాను. ఫ్రేంక్‌గా చెప్తున్నాను. నేనందరితోనూ ఫ్రేంక్‌గానే మాట్లాడతానండి."

"ఓ! యువార్ నైస్ మేన్!"

"రాజూ మూడు కాఫీ లెమ్మను."

"ఇప్పుడే త్రాగొచ్చాం."

"నా సంతృప్తికి."

"అలాగే."

"ఇక చెప్పండి. ఏం కావాలి?"

"మాక్కావలసినవి చాలా వున్నాయ్. రోజూ సాయంత్రం ఇలా వెళ్తూ నాలుగైదు రోజులుగా మీ షాప్ని చూస్తున్నాను. మీ "బై అండర్ ఒన్ రూఫ్" బోర్డ్ మంచి భావాన్ని స్ఫురింపచేసింది. నా మిసెస్‌కి ఇండోర్ డెకొరేషన్ పిచ్చెక్కువ. ఫారిన్ పుస్తకాలు తెప్పించి అబ్జర్వ్ చేస్తుంది. షి హేవ్ గుడైడియాస్ ఇన్ఫర్నిచర్ సెలెక్షన్. సాధ్యమైనంతవరకు అన్నీ ఒకదగ్గరే కొందామని నిశ్చయానికొచ్చాం."

"ఊఁ. టెల్మీ యువర్ రిక్వైర్‌మెంట్స్. ముందు మా దగ్గరున్నవి చూడండి. తర్వాత మీ అభిరుచికి అనుగుణంగా సిద్ధం చేయిస్తాను."

"మెయిన్ ఐటమ్స్ నువ్వు చూసెయ్ డియర్. నీకు టైమౌతూంది. వసుందనా్న వుగా! తర్వాత ఉడెన్ ఫర్నిచర్‌లో నాకు కావల్సిన డిజైన్లకోసం తీరికగా చర్చిస్తాను. నేనింత పెద్ద షోరూమ్‌లో తిరగలేను బాబూ!"

"ఓ! మరిచాను. నువ్వొట్టి మనిషివి కావుగా!...."

"రండి....రాజూ, మేడమ్‌కి కేటలాగ్స్ చూపించి మోడల్స్ సెలెక్ట్ చేయించు."

"యు-ఫోమ్ మేట్రెసెస్, పిల్లోస్, కుషన్స్, కార్పెట్ అండర్లేస్, ట్రావెలింగ్ కిట్స్-ఓ! బ్యూటిఫుల్ ఎగ్జిబిషన్! అన్నింటికీ ప్రైసెస్ వేలాడదీశారే."

"మరేఁ....కాఫీ తీసుకోండి."

"థేంక్యూ"

"మీకు కావలసిన సైజుల్లో కట్చేయించిస్తాను."

"అలాగే."

"కాట్స్ టేబుల్స్ చైర్స్ అల్మిరాస్ రేక్స్.... ఈ స్టీల్‌ఫర్నిచరంతా ఒకే కంపెనీదా?"

---

*నాగరిక జీవనంతోపాటు సుఖాలూ, సుఖాలమీద వ్యామోహాలూ పెరుగుతున్న జీవితాల్లో మనసులో ఎట్లావున్నా మనిషితో సర్దుకుపోవలసిన సందర్భాలు తటస్థపడుతూనే వుంటాయి.*

"చందన్, ఖీరా, ఇరోజ్, యునో ఉమూఫ్ గవర్న్‌మెంట్ సప్లైయర్స్ ఉయ్ హేవ్ సప్లైడ్ టు నోన్ మెని గెస్ట్ హౌసెస్, ట్రావెలర్స్ బంగ్లాస్ హాస్పిటల్స్ అండ్ ఆఫీసెస్"

ఐసీ!

"ఉషా టేబుల్ సీలింగ్ పెడస్టల్ ఫేన్స్ కేన్ ఫర్నిచర్, ఎలక్ట్రికల్ ఎప్లియన్సెస్, భేబీ కార్స్ పుష్ చైర్స్ ట్రీడిల్స్, గుల్మొహ చందన్ రెకోల్ట్ ఎయిర్ కూలర్స్, ఓల్టాస్, ఖ్వాహర్ ఆల్విన్ బోటిల్ కూలర్స్ వాటర్ కూలర్స్ ఎయిర్ కండిషనర్స్.. డ్రెసింగ్ టేబుల్స్, డైనింగ్ టేబుల్స్, సోఫాసెట్స్...."

"వీటి గురించి తర్వాత ఆలోచిద్దాం: ముందు ఓ మాంచి కంపెనీ ఒక సిక్స్టీ ఫైవ్ లీటర్ రెఫ్రిజిరేటర్ చూపించండి. చాలా రోజుల్నించి కొనాలనుకుంటున్నాను. ఇవాళ ఎలాగైనా తీసుకుంటాను. ఈ విషయంలో ఫ్రీ డెసిషన్ ఏమీలేదు నాకు. మీరు రికమెండ్ చేసిందే నమ్ముతాను మీ మీదా నమ్మకముంచి"

ఐ రికమెండ్ దిస్. ఇంటర్నేషనల్‌గా మంచి పేరుంది దీనికి....


రాజూ, ప్లగ్ తగిలించూ.

"చూశారా! బ్యూటిఫుల్ సెయిలింగ్! మీరు చేయాల్సిందేమీలేదు అక్కడ ప్లగ్ తగిలించి, ఇక్కడ కావలసిన టెంపరేచర్ పాయింట్‌కి నాబ్ని తిప్పి, ఇలా లైటుగా తలుపేయండి. ఈ ఎడ్జిలో మేగ్నెటుంది. దానంతటదే జెంటిల్‌గా అతుక్కుంటుంది. అందువల్ల మీరు అలక్ష్యంగా తలుపును చేరేసినా ఫరవాలేదు. ధూళి, అతిచిన్న సూక్ష్మజీవుల్ని లోనికి చొరనివ్వదు. లోపలి చల్లగాలిని వృధాగా బయటకి పోనివ్వదు. ఇలా తేలిగ్గా తీయండి. నాజూగ్గా ఓపెనౌతుంది, చూశారా లోపలంతా పోలిస్టిరిన్. త్రుప్పుపట్టదు ముక్కలవదు. రంగు పోదు. పదార్థాల ఘుమల్ని పాడు చేయదు. చాలా సులభంగా క్లీన్ చేయొచ్చు. శ్రమనుకోకుండా వారానికోసారి క్లీన్ చేసి, ఓ అరగంట సేపు తలుపు తెరిచుంచి, ప్రకృతి గాలికి చోటివ్వండి చాలు.

ఈ లోపల మొత్తం అంతటికీ ఒకే పీస్ కన్‌స్ట్రక్షన్‌గల గట్టి సీళ్ళున్నాయి. గాలిని, ద్రవాన్ని బయటికి పోనివ్వవు. ఈ చెస్ట్‌లో ఫ్రాజెన్డ్ ఫుడ్‌ని, ఐస్‌క్రీమ్ని స్టోర్ చేయండి. ఇందులోనే ఐస్ తయారౌతుంది. మటన్ని, ఫిష్‌ని ఇందులోనే నిల్వ చేస్తారు. ఫ్రాజెన్ ఫుడ్ ఎక్కువయితే ఈ బిన్‌లో ట్రేలో సబ్ జీరో టెంపరేచర్‌వద్ద నిల్వ చేయండి. ఇది క్రిస్పర్. పళ్ళూ కాయగూరలూ ఆకుకూరల్నీ ఇందులోపుంచి. పూట పూటకీ తీస్తుంటే అప్పుడే తోటనుంచి త్రుంచి తెచ్చినట్లు తాజాగా వుంటాయి. ఈ స్పేసంతా సలాడ్స్‌కి. ఈ కేబినెట్ సెల్ఫ్స్ అన్నీ అతి సులభంగా బయటికి వస్తాయి. కోరుకున్నంత స్థలాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. అతి తేలికగా ఈ తలుపులో ఇది కన్వీనియంట్ స్థలం గ్రుడ్లకి, ఈ చెషుల్లో మజ్జిగ, వెన్న ఇందులో బాటిల్స్ సైలెంట్ రెఫ్రిజిరేషన్ లాంగ్ లివ్ కంప్రెసర్ ఆటోమాటిక్ డిఫ్రాస్ట్ సిస్టమ్. కరెంట్ ఖర్చు తక్కువ, పొదుపైంది. మన్నికైంది నమ్మకగింది."

"వాటెబౌట్ ది గారంటీ పీరియడ్?"

"ఈ కండిషన్లో ఎంటైర్ ఫ్రిజ్‌కి ఒక సంవత్సరం, సీళ్ళు వేసిన పార్ట్సన్నింటికీ నాలుగేళ్ళు అండర్ కంపెనీస్ ఫైవియర్ ప్రొటెక్షన్ ప్లాన్."



"దీని హెడ్డాఫీసెక్కడ?"

"బొంబాయి కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, కాన్పూర్, సికింద్రాబాద్, జంషెడ్పూర్ కొచిన్, బెంగుళూరు, గౌహతి, చండీఘర్, విశాఖపట్నాల్లో దీనికి మార్కెటింగ్ బ్రాంచెసున్నాయ్. పై దేశాల్నుంచి రోజు రోజుకీ ఈ కంపెనీకి ఆర్డర్స్ కుప్పలు కుప్పలుగా వస్తుంటాయ్. నౌ దిస్ కోల్డ్ థింగిజ్ సెవింగ్ వెరీ హాట్ హాట్లీ!"

ఆహా!....

అరె! ఈ టాప్‌మీద ఇలా గీతలు పడ్డాయేమిటి?

"వచ్చిన కస్టమర్స్ పిల్లలు పెంకి పనులు చేస్తుంటారు. ఏమనలేం. పేకింగ్ వల్ల కూడా ఇలా అవుతుంది. అయినా లైట్‌గా వున్నాయి. కొద్దిగేకదా, అంతగా కనిపించడంలేదు."

"ఇదికాక మర్లేవా?"

"ఇదిగో ఇది చూడండి."

"అబ్బా! దీనిమీద ఇంకా ఎక్కువున్నాయి"

"మీ కోసం గొడౌన్లోంచి కొత్తది తీయిస్తాను,"

"అలాగే, అప్పుడే ఫ్రెష్‌గా పేకింగ్ విప్పింది మాత్రమే కావాలి నాకు."

"సాయంత్రం రండి, గొడౌన్లో చూపిస్తాను. వెనకేవుంది."

"సాయంత్రం పార్టీ వుంది. రేపు ఉదయం ఇంటికి పంపేయండి."

"పార్టీకెళ్ళేముందు ఓసారిలా కనిపించారంటే చూడొచ్చు."

"ప్రయత్నిస్తాను. మేట్రెసెస్, పిల్లోస్, కాట్స్, అల్మిరాల్ని రేపు సాయంత్రం వచ్చి సెలెక్ట్ చేస్తాను."

'డియర్, నీకు మీటింగ్కి టైమౌతుంది.'

"ఆఁ ఆఁ వెళ్తున్నాను. డ్రెస్సింగ్ టేబులూ, డైనింగ్ చెయిర్సూ... మిగతా వాటికి డిజైన్స్ సెలెక్ట్ చేసి, సైజెస్పవి ఫిక్స్ చేయించి ప్రీప్లాన్ తీసుకో..ఎంతవుతుందో ఎస్టిమేట్ వేయించి. అడ్వాన్సిచ్చి మన అడ్రస్సియ్....ప్రస్తుతానికి ఫ్రిజ్ డిసైడ్ చేశాను నువ్వు చూడు."

* * *

"సర్, ఈ మోడెల్లో ఆ కంపెనీవి మన దగర వున్నవీ రెండేగా! గొడౌన్లోంచి తీయిస్తానన్నారేంటి ఇందాక?"

"ఇవేం బంగాళాదుంపలూ, ఉల్లిపాయలూ అనుకున్నాడేమో ఇది కాదు అది. అదికాదిది అనడానికి. వేలు పోసి కొంటున్నాం. పైన చిన్న గీతలు పడ్డాయని అంటేరూ వద్దంటే, కుళ్ళిపోయాయా పారేయడానికి?! కంపెనీ వాపస్ తీసుకుంటుందా?! ఇలాం

టపుడే అసలు బుర్ర ఉపయోగించాలి. నీ రెండునెల్ల సర్వీసులో ఇప్పటికి మంచి ప్రశ్నేశావ్. ఇలా నా ప్రక్కనే ఉండి పైనమావంటే నువ్వోపెద్ద బిజినెస్‌మా.. వౌతావ్!"

"రమణయ్యగారి దగ్గర్నుంచి ఓ ఫ్రిజ్ పట్టుకురమ్మంటారా, పేక్ చేసుంది?"

"గాడిదా! నీకు బుర్ర లేదు. ఇలా పాకయిన వాటిని ఎలాగో ఒకలా వదిలించుకోవాలి. ఈ ఫ్రిజ్లోనే ఒక దానికి శుభ్రంగా క్రీమ్ పాలిష్ చేయించి కార్నర్స్‌లో స్పాంజ్ ముక్కలు పెట్టి గడ్డీ గట్రావేసి హార్డ్ పేపర్ చుట్టి, చుట్టూ కర్ర పేకింగ్ చేయించు. కంపెనీ మాదిరే! బ్రష్షూ సీరా తీసికెళ్ళి పేకింగ్ మీద నీ ఇష్టం వచ్చిన చేంతాడంత నెంబరెయ్. దాని ప్రక్కన అటూ, ఇటూ నీకు తట్టిన ఇంగ్లీష్ లెటర్స్ నాలుగైదు రాయి అది కోడ్. ఫ్రమ్ కంపెనీ పేరు బోల్డ్ లెటర్స్‌లో రాసి, బోంబే పేరుకి ఇంపార్టెన్సియ్ టు సెల్ఫ్ని, మనూరి పేర్రాయ్ పని చకచకా సాగాలి. బహుశా సాయంత్రం రావొచ్చు. అతని వెనకే పంపించేద్దాం."

"సర్, మిగతా సామాను చాలా పెద్ద ఎత్తున కొంటారనుకుంటాను. ఆమె వద్ద లిస్ట్ చూశాను. చాలా రాశారు. దాదాపు పది పదిహేను వేలవరకు పర్చేజ్ చేస్తారేమో?"

"ముందు ఫ్రిజ్ సంగతి చూడు. అవసరమైతే వర్క్‌షాప్కి తీసికెళ్ళి. కార్పెంటర్ సహాయం తీసుకో. వోల్టేజ్ స్టెబిలైజర్ లేదనుకుంటాను, రమణయ్యగారి దగ్గర్నుంచి తే!"

"ఆఁ."

"మాధవా, నువ్వు టైపాపి, కింద కస్టమర్స్‌ని రిసీవ్ చేసుకో. రాజుకి పనుంది. పైన నేను కొన్ని ఫైళ్ళు చూడాలి. వోయ్ కళ్ళద్దాలూ ఓ కొత్త లోకల్ ఫైల్ ఓపెన్ చెయ్! కె రవికుమార్ ఒన్ టూ సిసిఐ వివేకానంద కాలనీ. లెనార్డ్ ఒన్ సిక్స్టీ ఫైవ్. వుడెన్ అండ్ స్టీల్ ఫర్నిచర్. ఇదిగో, వుడెన్ ఫర్నిచర్ ఎస్టిమేషన్ ఆ ఫైల్లో వుంచు."

* * *

"నమస్కారమండీ...."

"ఓ! నమస్తే. రా, కూర్చో రాజూ"

"దాదాపు వారమైంది. మీరు రావడం మానేశారు, బాలెన్స్‌మౌంట్ ఐదొందలూ ఇమ్మని, డ్రెస్సింగ్ టేబుల్ రెడీ అయిందనీ, డెలివరీ తీసుకొమ్మని మా బాస్ చెప్పమన్నారు. ఇదుగోండి మీరివ్వాల్సిన బాలెన్స్ డిటైల్స్."


పోటీ ముగింపు 30 ఏప్రిల్ 1979

1979 నవలల పోటీ

ఫలితాల ప్రకటన 22 జూన్ 1979

మొదటి బహుమతి రు. 4000
రెండవ బహుమతి రు. 3000
మూడవ బహుమతి రు. 2000

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రం బిల్డింగ్స్ - విజయవాడ-4





శుభవార్త

శరీరంలో ఏ భాగంలోనైనా, వ్యాధి పేరేదైనా, అర్థం కాకపోయినా డా॥ ఎన్. ఎస్. రావు, M. B. H., R. M. P. గారిని సంప్రదించండి.

గ్యాస్టిక్ ట్రబుల్స్, చర్మవ్యాధులు, ఉబ్బసము, సుఖవ్యాధులు, నరాల బలహీనత, పిల్లలు లేనివారికి మా ప్రత్యేక చికిత్సలు కలవు.

N. B. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతుము. మదరాసు, బెంగుళూరు, ఆంధ్ర అంతట ముఖ్య కేంద్రాలలో క్యాంపులు గలవు. యోగ్యతా పత్రములు కలవు. మీ దగ్గరలోవున్న క్యాంపు డేటు కొరకు రిప్లయి కార్డు వ్రాయండి.
పరీక్ష ఫీజు : రు. 12/- చికిత్సకు అదనం.

హెడ్డాఫీసు : రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్
చింతలబస్తీ, 6-2-961, ఖైరతాబాద్,
హైదరాబాద్-500 004, (ప్రిమియర్ కేఫ్ సందులో)

"నా మిసెస్ ఇంట్లోలేదు వంటా అదీ చాలా ఇబ్బందిగా ఉంది. రాలేకపోయాను. మేం ఆర్డరిచ్చిన ఫర్నిచరంతా అందినట్టే.... ఆ డ్రెసింగ్ టేబుల్ రేపు పంపండి.. డబ్బిచ్చేస్తాను."

"ముందు ఎమౌంటిమన్నారండి."

"ఏం? అంత డబ్బిచ్చాను! నమ్మకం లేదా?"

"ఆ విషయాలు నాకేం తెలుసండి? వారడగ మన్నట్లడిగాను."

"హుం. నాకు తెలుసయ్యా మీ బాస్ ఎత్తులు!! షాప్‌లో నాకు చూపించిన పాత ఫ్రిజ్‌నే పాక్ చేయించి అంటగట్టాడు. ఆ రోజు చీకటి పడుతుంటే నాకు మహా క్రొత్త ఫ్రిజ్ చూపిస్తున్నట్లు కరెంటులేని గొడౌనుకి తీసుకెళ్ళాడు."

మోసపోయాను

....మొన్న ఎంక్వైరీ చేస్తే తెలిసింది. మీకు ఆ కంపెనీ డీలర్షిప్పే లేదట. కంపెనీ రికమెండ్ చేసిన రిటైల్ రేట్ కంటే చాలా ఎక్కువ వసూలు చేశారు నా దగర. పోనీ, నేను డబ్బుకి లెక్క చేయను. ఏదీ?.. మిగతా నాటన్నింటికీ ఇవ్వరని రవికుమార్‌గారూ మీలాంటి కస్టమర్స్‌ని ఈ తల వెంట్రుక అంత మందిని చూశానండి.... మొన్న మీకు పంపిన బాలెన్స్ డిటైల్స్‌ని మళ్ళీ రిజిష్టర్ పోస్ట్‌లో పంపితే తిప్పికొట్టారు అడగడానికి వచ్చిన రాజుని ఏవేవో మాటలు అని కొట్టి పంపారు. వాడు నడవడానికి శక్తియూ లేక రిక్షామీద వచ్చాడు మీకు కోర్ట్ నోటీస్ పంపిదా మనుకుంటున్నాను. ఇటువంటి అక్రమ ప్రవర్తనకి."

"మీ రాజుని నేను కొట్టానా!!"

"ఏం రాజూ. నిన్ను కొట్టానా?"

".... .... ...."

"దాదాపు పదిహేను వేలసామాను ఖరీదు చేసిన వాడిని ఆఖర్లో ఈ కొద్ది మొత్తం పూర్తి చేయలేనూ?!! .... ఫ్రిజ్ విషయంలో మీరు నన్ను మోసం చేశారు. అదే మీ వాడితో అన్నాను. అంత మాత్రాన ఈ కల్పితాలు చేస్తారా? అసలు మీకు ఆ కంపెనీ డీలర్షిప్పుందా? ఆథరైజ్డ్ సర్వీసింగ్ ఫెసిలిటీ వుందా మీ దగ్గర?....సిగరెట్ తీసుకొండి"

"థేంక్స్. మాకు డీలర్షిప్ లేదని

క్రొత్త నూర్చిన వడ్లకు సరికి సరి రేగు
బండ్లమ్మవచ్చె లంబాడి పడుచు —
వినిపించె వీధిలోనన గంగిరెద్దు దా
సరి సీత పెండిలి సలుపు కేక.

ఇచ్చారుగాని, ఫ్రిజ్‌కి బిల్లిచ్చారా? గ్యారంటీ వారంటీ కార్డ్సేవీ? అవీ లేవు. అప్పుడే వారం గడిచింది. ఆ మధ్య నే నడిగితే ఇదిగో, అదిగో అని సాకులు చెప్పి మీ షాప్ చుట్టూ నన్ను తిప్పారు. ఇప్పుడు నేను మా ఇంటి చుట్టూ మీ బాస్‌ని ఎలా పరిగెత్తిస్తానో చూడు!! అమాయకుణ్ణనుకున్నాడు గామోసు. మర్యాదగా డ్రెసింగ్ టేబుల్ని రేపు డెలివెర్ చేయండి. లేకపోతే చాలా గొడవౌతుంది. ఇలా అన్నానని చెప్పు మీ బాస్తో!

"గుడ్మోణింగ్ సర్!"

"గుడ్మోణింగ్."

"రాజూ, రెండు కాఫీ తెమ్మను."

"డ్రెస్సింగ్టేబుల్ పంపలేదేవండీ?"

"మీరు పేమెంట్ పూర్తిగా చేయలేదు"

"ఇంక నేనుమీకు పైకమివ్వక్కర్లేదే"

"ఆం. మీరీ గడుసు మాటంటారని నాకు తెలుసు! పదిహేను రోజులుగా మీరు రానప్పుడే నేను ఊహించాను. డ్రెస్సింగ్ టేబుల్ పంపిస్తే మరి బాలెన్స్ఎమౌంట్ మీకెవరు చెప్తారు? లేకుంటే మేమెలా అమ్ముతామివి!"

"ఈ మాటలు ఎదురు కదలకుండా ఓ మూల కూర్చున్నవాడికి చెప్పండి. మీ వ్యాపారం కిటుకులు నాకు తెలుసు! కంపెనీ రికమండెడ్ రేట్ కంటే ఎక్కువ వసూలు చేశారు నేను డబ్బుకి లెక్క చేయను. ఏవీ? బిల్లూ గ్యారంటీ వారంటీ పత్రాలు ఇంతవరకు ఇవ్వనేలేదు. ప్రతి ఐటమ్కీ అడ్వాన్స్ తీసుకున్నారు. ఉడెన్ ఫర్నిచర్‌కి రెట్టింపు మొత్తాన్ని వసూలు చేశారు ఈ ఫాషనూ,ఆ ఫాషనూ అని. మిమ్మల్ని నమ్మినమని ఇంత మోసం చేస్తారా? ఇంతవరకు అన్నింటినీ ఇంటికి పంపి. ఇప్పుడు ఆఖర్లో మీ మోసాలు బయటపడ్డాయేమోనని అనుమానమొచ్చి డ్రెసింగ్ టేబుల్ని షాప్‌లో తీసుకొమ్మంటున్నారు."

"అవును. మీరు డ్రెసింగ్ టేబుల్ని ఇంట్లో ఉంచుకొని ఇవ్వాల్సిన మొత్తాన్ని ఎగేస్తే? మీలా మోసం చేయడం మా బిజినెస్ కాదు. మీలా ఫోర్ట్వంటీ మనిషిని కాను!

"మర్యాదగా మాట్లాడండి. ఎవరండీ మోసం చేస్తా? మీరే ఫోర్ట్వంటీ మనిషి ఆ మధ్య నేను ఊళ్ళో లేకపోవడం చూసి ఎలక్ట్రికల్ ఎప్లియన్సెస్ కోసం సంతకం లేని చెక్కిచ్చి. సామానంతా ఇంట్లో పడేసుకొని రెండు రోజులు కేంపెళ్ళారు. మావాళ్ళు బ్లైండ్‌గా బ్యాంక్ కెళ్ళే. తర్వాత మీ ఇంటిచుట్టూ సంతకం కోసం తిరిగారు. రాత్రి రాత్రిమీద మీరు చెక్కేస్తే మేమెవర్నడిగుండే వాళ్ళం?

"ఆ చెక్కు విషయంలోకాస్త పొరపాటే జరిగింది. అంత మాత్రాన ఈ అర్థంలేని మాటలేమిటి?"

"మీరు నన్ను మీయింటిచుట్టూ పరిగెత్తిస్తారు? నేనింకా స్థితికి దిగజారలేదు ఈ చేతుల్ని పుట్టించిన నా తండ్రి చేతులు పులుల్ని చంపాయ్! అప్పటి బ్రిటిష్ పాలకుల్ని గడగడలాడించాయ్! ఏమనుకున్నారో?...."

"మీరింత అగ్గిగా మాట్లాడతారనుకోలేదు. మీ పెర్సనాలిటీ చూసి మంచివారనుకున్నాను."

"ఏం? మీరు ఇవ్వాల్సిన బేలెన్స్‌ని ఎగ్గొడదామనుకోలేదూ డ్రెసింగ్ టేబుల్ని తీసుకొని. మీ ఎత్తు నాకు తెలియదనుకున్నారా! డబ్బివ్వకుండా కోర్ట్లో సర్దుకుని కాజేద్దామనుకున్నారా? భార్యా భర్తలిద్దరూ కలసి చేసిన ఇలాటి మోసాల్ని పేపర్లో చాలా చూశాను. మీ ఆలుమగల్నిద్దర్నీ కోర్టు కెక్కించి నా డబ్బు కక్కిస్తాను. అవసరమైతే మీ ఆవిడకి బోనులోనే పురుదోయిస్తాను!"

"షటప్ యువర్ మౌత్! వాట్ నాన్సెన్స్ ఆర్యూ టాకింగ్? మాటలు మనిద్దరికీ జరుగుతున్నాయి. మధ్యన ఆమె నెందుకు కలుపుతావ్? నీకూ పిల్లలున్నారనుకుంటాను. ఇలాగేనా బాధ్యతలున్న తండ్రి ఎవరితో నయినా మాట్లాడే తీరు? ఎలా మాట్లాడాలో ఎవర్నయినా అడుగు. లేకపోతే మాట్లాడడం నేర్చుకో!"

"నేనేం నేర్చుకోనక్కర్లేదు. నేనే ఇంకొకరికి నేర్పగలను. యు ప్లీజ్ గెటౌట్ ఫ్రమ్మియర్!!"

"కాదు, నువ్వు నేర్చుకోవలసింది చాలా వుంది. ఎంత లాభాల కోసం వ్యాపారం చేసినా ఇలాటి ప్రగల్భాలా!? అసలు నీతో లావాదేవీలు పెట్టుకొని నన్ను నేను మోసం చేసుకున్నాను. నిన్నని ప్రయోజనంలేదు."

"నా డబ్బెలా రాదో చూస్తాను. నీ కంపె

నీకి రాస్తాను. నీ బాడ్ కాండక్ట్ గూర్చి. నాకు పే కావలసిన మొత్తం బిల్లెమౌంట్ వాళే ఇస్తారు!"

"ఆఁ హాఁ!.... నీకు డీలర్షిప్పిచ్చిన కంపెని లన్నింటికీ నీ అక్రమాల్ని తెలిపా నంటే నీ వేమౌతావో ఆలోచించుకో!"

"నువ్వు నన్నేమీ చేయలేవు."

"వెళ్తాను. మళ్ళీ ఈ జన్మలో నీ షాప్ ముఖం చూడను. ఇంతటితో నీ కున్న గుడ్ విలూసరి!.... ఫ్రిజ్ సంగతేం చేస్తావ్?"

"వెయిట్ మేన్.... టేక్దిస్ కాఫీ!"

"ఇహ అఖ్ఖర్లేదు."

"ఫరవాలేదు తీసుకోండి చల్లారి పోతూంది. చూడండి. మాటలు మాటలే. స్నేహం స్నేహమే! నేనేం కాదనలేదే! కంపెనీకి రాశాను. ఓ నెల రోజుల్లో గారంటీ వారంటీ కార్డ్సు వస్తాయి. రేపు బిల్లూ. మిగతా సామాను పంపుతాను. మీకీ సందేహాలున్నప్పుడు నేరుగా నాదగ్గర కొచ్చి, నివృత్తి చేసుకొనుంటే బావుణ్ణు. ఈ వ్యవహారం ఇంతవరకు వచ్చేదేకాదు. మీరా రావడం మానేశారు. మేమా వ్యాపారస్తులం.... రకరకాల ఆలోచనలొస్తాయి. ఏదో ఆవేశంలో వ్యాపార రీత్యా అల వాటుగా మాటలనేశాను. మరేమీ అనుకో వద్దు."

"నేను మాత్రం ఏమన్నానూ. డబ్బివ్వ ననలేదే! మీరు చెయ్యవల్సిన ఫార్మాలిటీస్ పూర్తి చేయలేదు....నాలుగువేలు పోసి ఆ వస్తువు తీసుకున్నాను. కొన్నవాడిని నేనేం కావాలి?"

"మీ ఫ్రిజ్ కి ఏమొచ్చినా బాగుచేయించే పూచీనాది. తక్షణం ఇక్కడికి పంపిం చండి మరుసటి రోజే పూర్తి కండిషన్లో మళ్ళీ మీ ఇంట్లో వుంటుంది!"

"అలా అన్నారూ బావుంది ముందే ఈ పూచీ ఇసే బావుండేదిగా!"

"త్వరలోనె ఆ కార్డ్సవీ మీ కందేటటు చేస్తాను"

"బాలెన్సెమౌంట్ రేపు వుదయం ఆఫీస్కి వెళుతున్నపుడు తెస్తాను. ఇప్పు డాస్పిటల్కెళ్ళాలి"

"ఏమయిందండి?"

"ఆమెని సుబ్బారావ్ హాస్పిటల్లో జాయి న్చేశాను. మగపిల్లడుమూడురోజులయింది ఆఫీసులో పని ఒత్తిడి-ఇంట్లో సమస్యలు ఇలాంటి చికాకులు"

"అరె! ఇంత సేపూ చెప్పలేదేవండీ.... ఈ హాపీ న్యూస్!! తల్లీ పిల్లా క్షేమమేనా? ఇంటి కెప్పుడు తీసుకొస్తారు?"

"రెండ్రోజులు తర్వాత."

"నా మిసెసూ, ఫాదరూ, మదరూ, పిల్లలూ, రాజూ అంతా కలిసొస్తాం కాకో. మీ అబ్బాయికి యు-ఫోమ్ బాంబినా సెట్ ప్రెజెంట్ చేస్తాను ఇటీజ్ వెరీ కంఫ ర్టబుల్ ఫర్ బేబీస్."

* * *

"డియర్, ఎలా ఉంది ఒంట్లో? డాక్టే వన్నారు? మన మనుకున్నట్లు రెండ్రో జుల్లో డిశ్చార్జ్ చేస్తారా?"

ఆఁ

"బాబు నిద్దట్లో నవ్వుతున్నాడ యే. ముందు ఇక్కడి సంగతి విడిచిపెట్టు నీ ముఖమేం ఇలావుంది. చెప్పు డియర్."


"....ఏమీలేదు"

"ఫర్నిచర్ షాప్ వాడితో కాస్త గొడవ యింది. వనమే మోసం చేయాలనుకున్నా మట వాణ్ణి.... ఆఖరికి ఇలా రాజీ అయింది. నాకు మరి వాడి ముఖం చూడ బుద్ధి కావడం లేదు. రేపెవరి చేతనయినా డబ్బు పంపిచేస్తాను. వాడితో సంబంధం మరి నా కిష్టం లేదు. ఛీఛీ ఎంత అసహ్యం మనుషులు!!!"

"చూడు డియర్, ఇలా ఏవగించుకో వద్దు. జరిగింది జరిగిపోయిందిలే."

"సహజంగా మానసికంగానూ, శారీర కంగానూ ఇలాంటి పరిస్థితుల్లోనే మనకు సంకుచితత్వం కలుగుతుంది. ఈ బల హీనత నుంచి బయటపడి, సహృద యంతో మళ్ళీ ఆ పాత మనిషితోనే నవ్య మార్గాన నడవడం అవసరం. ఇప్పటికే జరిగిన పాత సంగతులన్నీ ఒక ప్రక్కన పెట్టు మనం విజ్ఞానంతో ధనాన్ని, వస్తు వుల్ని, మన అవసరాలను తీర్చుకునేందుకు వినియోగించుకుంటున్నాం........ బాహ్య దృష్టితో ప్రపంచం నడుస్తున్న తీరును గమ నించు. మీరిద్దరూ గడుసుగానే మాట్లాడు కున్నారు. మొదట్లో అనరాని మాటలు అన్నా. తను తొందరపడి అన్న మాటలు తప్పని తనే తెలుసుకున్నాడు. డియర్, ఆఖర్లో నిన్ను జయింది తనూ జడిశాడు. ఏది ఏమైనా అతనిలో ఉన్న సంస్కరణా భావానికి ప్రోత్సాహం మనం తప్పక అర్పించాలి. దేనికయినా మనలో కలిగే భావమే ప్రధానం. మన మిలా అను కుంటే అలానే జరుగుతాయి సరిపెట్టుకో లేని నీ మనసుని సరిచేసుకో. అద్దంమీద చేరిన జిడ్డుని తొలగించు. విలువైన వస్తువుని మనం తెచ్చుకున్నాం. అదీ మనింట్లో మనిషే! మన అవసరాలని తీరుస్తున్నది కానీ, యంత్రం. రేపొ ద్దున సరిగా పనిచేయకపోతే అడగాల్సింది అతడ్నే. కనీస గ్యారంటీ పీరియడ్ వర కైనా. నాకు తట్టినవివి. ఇవన్నీ నీకు తెలిసినవే. ఇలాంటి సమయంలో నాకై నేను తెలియజేయడం నా విధి. ఏమంటావ్? ఏమై రైట్? సే డియర్"

"అవున్డియర్....నష్టకుపోవాలి. ఇంకా మనల్ని మోసం చేయాలని ప్రయత్నిస్తే వాడికో గుడ్ బై! రెఫ్రిజరేషన్ స్థలాలు చాలా ఉన్నాయ్" ★



సంక్రాంతి ముగ్గు పంపినవారు : సి. హైమ. రాజమండ్రి-3